## గ్రూప్-3 పరీక్షా కేంద్రాలు తనిఖీ



బోడుప్పల్ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో పరీక్ష కేంద్రంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**బోడుప్పల్, నవంబర్18:** గ్రూప్-3 పరీక్షలు సజావుగా సాగేందుకు తీసుకున్న చర్యల గురించి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేదందర్ ఆరా తీశారు. ఈ మేరకు సోమవారం బోడుప్పల్‌లోని సిద్దార్థా పబ్లిక్ స్కూల్, పీర్జాదిగూడ ఉప్పల్ డిపో సమీపంలోని ఒమేగా మహిళా డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు చేసిన ఏర్పాట్లను, కల్పించిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## బస్తీ దవాఖానలను బలోపేతం చేయాలి



వైద్య సేవలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

**ఉప్పల్, నవంబర్ 18:** మాజీ సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో తీసుకువచ్చిన బస్తీదవాఖానాలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలోని బస్తీదవాఖానను సోమవారం కార్పొరేటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ దవాఖానలో వైద్య సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. బస్తీదవాఖానలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, కరుణ, రాజబాబు, ప్రీతిరెడ్డి, సంజన్న, బుచ్చన్న, ఖదీర్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతలు అరెస్టు

**మల్కాజిగిరి, నవంబర్ 18:** గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేసిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం... కానాజీగూడ గ్రీన్ ఫీల్డ్ కాలనీలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడిచేసి శేఖర్, రవినాయక్, మధుసూదన్‌ను అరెస్టు చేశారు. వీరు ఆంధ్రప్రదేశ్ అరకు నుంచి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతున్నారు. వీరి వద్ద నుంచి 10కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని కొనడానికి వచ్చిన హస్మత్‌పేటే, బోయిన్‌పల్లి, రసంకు చెందిన కల్యాణ్, రాజు, నరేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరిని తమదైన శైలిలో ప్రశ్నించడంతో గంజాయిని తీసుకువచ్చి అమ్ముతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఆరుగురిని అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

# సర్వే ఆధారంగానే పథకాలు వర్తింపు

### సర్వే ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్, అధికారులు



ఘట్‌కేసర్‌లో కుల గణన సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా



మల్లాపూర్‌లో సర్వేప్రక్రియ పరిశీలిస్తున్న మున్సిపల్ అడినిస్ట్రేషన్ డిప్యూటీ సెక్రటరీ, సీహెచ్. ప్రియాంక, అధికారులు

**ఘట్‌కేసర్‌రూరల్, నవంబర్ 18:** సమగ్ర ఇంటింటి కులగణన సర్వేను విజయవంతం చేయాలని, సర్వే సర్వే నివేదిక ఆధారంగానే పథకాలు వర్తిస్తాయని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేను సోమవారం ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల గణన సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొని వివరాలను తెలియజేయాలని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలన్నారు. కుటుంబంలోని వ్యక్తుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య వంటి మరిన్ని అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానం తీసుకోవాలన్నారు. కులగణన సర్వేతో ఆయా కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే వివరాలతో పాటు నిరుద్యోగుల వివరాలు ఉంటాయని చెప్పారు. ప్రజలో అపోహలు పడొద్దని సర్వే పారదర్శకంగా ఉంటుందన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, మేనేజర్ మల్లారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **కాప్రా:** కాప్రాసర్కిల్‌లో జరుగుతున్న ఇంటింటి సమగ్ర సర్వేను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ సెక్రటరీ, ఎల్‌బీనగర్ జోన్‌కు సర్వే ప్రత్యేక పర్యవేక్షణాధికారి సీహెచ్. ప్రియాంక సోమవారం పర్యవేక్షించారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్ ఎన్యూమరేషన్ బ్లాక్ నంబర్ 63, ఎస్‌వీనగర్ ఎన్యూమరేషన్ బ్లాక్ నంబర్ 96లలో ఎన్యూమరేటర్లు సర్వే ప్రక్రియ చేపడుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఏఎంసీ ఆనంద్, పీఓ దామోదర్, బిల్‌కలెక్టర్ ముఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

● **ఉప్పల్:** నాచారంలోని హెచ్‌ఎంటీనగర్‌లో నివాసం ఉంటున్న నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఇంటిని సోమవారం సిబ్బంది సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వివరాలను అందజేశారు. సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సమాచారం అందించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

## వరదముంపును శాశ్వతంగా పరిష్కరిస్తాం



వెంకటాపురం డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, నవంబర్ 18:** వరదముంపును శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వెంటాపురం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో ఎమ్మెల్యే పాదయాత్రచేసి స్థానికులను సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం ఛత్రిగడ్డకు ఆనుకొని ఉన్న ప్రహరీకి ఉన్న రంధ్రం వదరనీటితో పాములు, విషపురుగులు వస్తున్నాయని, దీన్ని అరికట్టడానికి కంటోన్మెంట్ అధికారులతో సమావేశమై సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కంటోన్మెంట్ ఆఫీసర్ మహేందర్, రాజు, రాజేష్, రామకృష్ణ, ముఖద్దం, సర్వేశ్, నాయకులు అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**మౌలిక వసతులు కల్పిస్తాం**

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ చంద్రపురం కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్, ఏఎంహెచ్‌ఓ రజిని, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సీతారామరావు, శ్రీనివాసరావు, పవన్‌కుమార్, ఆదిత్య, ఆనందరావు, కృష్ణమూర్తి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి



నిధులు కేటాయించాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**చర్లపల్లి, నవంబర్ 18:** చర్లపల్లి డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. చర్లపల్లి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లమని, అదేవిధంగా డ్రైనేజీ, తాగునీటి పైప్‌లన్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి నివేదికలు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, సాయిజెన్‌శేఖర్‌పాల్గొన్నారు.

**శబరికి వెళ్లే భక్తులకు సౌకర్యాల కల్పనకు కృషి**

శబరిమలకు వెళ్లే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి హాజరై స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహాపడి పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పడిపూజ అనంతరం అయ్యప్ప అన్న ప్రసాదవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్, హెచ్‌బీకాలనీ డివిజన్ల కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ రామారావు, పారిశ్రామికవేత్తలు, పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

### వీఎల్ఎస్ఐ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు

మేడ్చల్, నవంబరు 18 : వీఎల్ఎస్ఐ టెక్నాలజీపై పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు అపారంగా ఉన్నాయని జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ సత్య సావిత్రి అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో మంగళవారం ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో వీఎల్ఎస్ఐ టెక్నాలజీపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, ఈసీఈ హెచ్‌వోడీ డాక్టర్ రవీంద్రబాబు, అధ్యాపకులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ రాజేశ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం



మల్కాజిగిరి సర్కిల్‌లో ప్రజావాణిలో సమస్యలపై డీసీ రాజుకు వివరిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

**మల్కాజిగిరి, నవంబర్ 18:** ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో డీసీకి కార్పొరేటర్‌తో పాటు స్థానికులు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ బస్తీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్ట్రీట్ లైట్లకు టైమర్ పనిచేయక రోజంతా లైట్లు వెలుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, వెంటనే టైమర్లకు మరమ్మతులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో**

**ఉప్పల్:** కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేవైఎం నాయకులు రాచకొండ శివకుమార్, న్యూరాంనగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, రోడ్లను తవ్వి వదిలేశారని, కనీసం మరమ్మతులు చేయడంలేదని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మాదవేణి మమత, ప్రీతి, ఉపేంద్ర, గౌతమి, సాత్విక, షేక్ హసీనా, జలమ్మ, లతా,జ్యోతి పాల్గొన్నారు.



కీసరగుట్టలోని శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



కీసరగుట్టలో స్వామివారి దర్శనం కోసం క్యూలో వేచిఉన్న భక్తులు

# ఆలయాల్లో కార్తీక సందడి

**కీసర, నవంబర్ 18:** కీసరగుట్ట శివనామ స్మరణతో మారుమోగింది. కార్తీకమాసం మూడో సోమవారం కావడంతో శివభక్తులు భారీ ఎత్తున కీసరగుట్టకు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే గర్భాలయంలో స్వామి వారికి తేనె,ఆవుపాలు, పంచామృతంతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని వేదపండితులు నిర్వహించారు. క్యూలైన్లన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు కాశీవిశ్వేరాలయం, శ్రీ నాగదేవత, శ్రీ లక్ష్మీనర్సింహ స్వామును దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

**శివలింగాలకు అభిషేకాలు**

కీసరగుట్టలోని రాజగోపురం ముందున్న శివలింగాలకు భక్తులు భక్తులు తేనె, ఆవుపాలతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించుకున్నారు. శివలింగాల చుట్టూ మహిళ భక్తులు కార్తీకదీపాలను వెలిగించారు.

**వెలుగు గుట్టలో పూజలు**

**ఉప్పల్:** కార్తీక సోమవారం సందర్భంగా ఉప్పల్‌లోని వెలుగు గుట్ట మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం అర్చనలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రవాణాశాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జన్ని రఘు, డైరెక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, మురళి, రమేష్‌రెడ్డి, విజయ్‌కుమార్, మల్లేష్, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, సుదర్శన్, నాగమణి, మంజుల, కవిత, అర్చకులు రమేష్‌కుమార్‌శర్మ, ఫణికుమార్ శర్మ పాల్గొన్నారు.



అల్వాల్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఏంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్



కీసరగుట్టలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్న భక్తులు

**చంద్రమౌళీశ్వర ఆలయంలో..**

**మల్కాజిగిరి:** చంద్రమౌళీశ్వర ఆలయంలోని శివాలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఏంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కాపులు అన్ని రంగాల్లో
## అభివృద్ధి సాధించాలి




మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయభారతి తదితరులు

**చర్లపల్లి, నవంబర్ 18:** కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సాయని విజయభారతి పేర్కొన్నారు. కాపు రజితోత్సవ వనభోజన ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ అధ్యక్షుడు నీలం రాంబాబు, ప్రైమ్ నైన్ టీవీ సీఎండీ రఘువీర్, నాయకులు వడ్డే సుబ్బారావు, ఖనిజం రామారావు, బొండాడ రాఘవేంద్రరావులతో కలిసి ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్ విజయభారతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాపులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, కాప్రా కాపు కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దలకు పైగా కార్తీక వనభో జనత్సోవాలు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం కాప్రా కాపు కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పలు విభాగాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కాపు కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు జీవీఎన్.రావు, ప్రధాన కార్యదర్శి నాగు, ప్రతినిధులు రెడ్డి శ్రీనివాస్‌రావు, దేవరకొండ శ్రీనివాస్ రావు, శంకర్‌రావు, పులి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



ఉన్నత విద్యామండలి ఆర్‌జేడీ విజయలక్ష్మిని కలిసి వినతిపత్రాన్ని అందిస్తున్న టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు

**కీసర, నవంబర్ 18:** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రాన్ని అందించారు. ఈమేరకు సోమవారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఏడీ లింగయ్య, ఏఎస్‌పీడీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ రాధారెడ్డి, కెఎస్‌ఆర్‌ఆర్‌సీ మూర్తి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య ఆర్‌జేడీ విజయలక్ష్మిని కలిశారు. అధికారులను కలిసిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, అదనపు కార్యదర్శులు రమేశ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహీ, హైదరాబాద్ జిల్లా నాయకులు వై. స్నేహ, వెంకటేశ్వరరావు, తెలంగా ణ ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### సకల హంగులతో మార్కెట్‌యార్డును నిర్మిస్తాం

**జవహర్‌నగర్, నవంబర్ 18:** జవహర్ నగర్ కార్పొరేషన్‌లో సకల హంగులతో మార్కెట్‌యార్డును నిర్మిస్తామని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం కాప్రా తహసీల్దార్ సుచరితతో కలిసి మార్కెట్ యార్డు నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL.DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.No. 645 OF 2022

Between:
**M/s. Patil Agro-Tech.,**
Represented by its Authorized Signatory Mr. B.N. Sajjan, ...Plaintiff.
AND
**Syed Jaleel Ahmed** & others ...Defendants

To,
**1. Syed Jaleel Ahmed,** S/o. Syed Yousuf, **2. Syed Kaleem Ahmed,** S/o. Syed Jaleel Ahmed, **3. Syed Saleem Ahmed,** S/o. Syed Jaleel Ahmed, **No. 1 to 3** are R/o Sy.No./Sub-Division No. 176/3, Yellampet Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. **4. Ritesh Karnani,** S/o. Ramesh Kumar Karnani, **5. Siddharth Karnani,** S/o. Ramesh Kumar Karnani, **No. 4 and 5** are R/o Sy.No./Sub-Division No. 177/8, Yellampet Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. **6. Katikaneni Real Estates,** Rep. by its Prop. Mr.K.V.Narsinga Rao R/o. Sy. No: 177, Yellampet Village, Medchal Mandal, Medchal-Malkajgiri District. **...Defendants No.1 to 3 & 6 to 8**

Please take the notice that the Plaintiff filed O.S. No. 645 of 2022 U/S 26, Order VII, Rule 1 of CPC against you 1 to 3, 6 to 8 and others for Recovery of Possession. Notices sent to you were returned unserved. Hence notice is issued by publication. The OS is posted to **22-11-2024** for your appearance. You are required to appear before the Hon'ble II Addl. District Judge, Medchal-Malkajgiri District at Medchal on that day by 10:30 am either in person or through an Advocate or else the matter will be proceeded in your absence.

**(By Order of The Hon'ble Court)**
Sd/- **C.YADAGIRI, D.SRIKRISHNA, S.SARITHA,** Advocates,
# 2-2-24/BL/19/OL, Flat No.102, Chandantara Residency, D.D.Colony, Bagh Amberpet, Hyderabad-500 013.
**Ph: 9849276448**

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

**బోడుప్పల్, నవంబర్17:** బోడుప్పల్ నగరపరిధిలోని 8,13డివిజన్లకు చెందిన సత్యలక్ష్మి, దివ్య అనారోగ్యానికి గురైయ్యారు. వారు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా సత్యలక్ష్మికి రూ.60వేలు, దివ్యకు రూ.60వేల చొప్పున మంజూరైన చెక్కులను సోమవారం మేయర్ అజయ్‌యాదవ్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌తో కలిసి బాధితులకు అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, కార్పొరేటర్ వెంకటేశ్‌యాదవ్, నాయకులు యాదగిరి, తరణ్, లోకేష్, ప్రభాకర్, రాఘవ కాలనీవాసు లు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్:** పోచారం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు బాలగోని చిన్న నర్సింహులు గౌడ్ ఇటీవల ప్రమాదానికి గురై దవాఖానలో చికిత్స పొం దాడు. అనంతరం ఆయన సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.60.000 మంజూరయ్యాయి. ఈ చెక్కును టీపీసీసీ ఉపాధ్యక్షుడు జంగయ్య యాదవ్ అతనికి సోమవారం అందజేశారు.

**మేడ్చల్:** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన నాలిక జయకు సీఎం సహాయ నిధి నుంచి రూ.60వేలు ఆర్థిక సాయం మంజూరైంది. ఆచెక్కును సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్ జయ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, కాం గ్రెస్ నాయకులు ఉన్నారు.

## యాంటీబయాటిక్స్ వాడకాన్ని తగ్గించాలి

**మేడ్చల్, నవంబరు 18 :** యాంటీబయాటిక్స్ ప్రాణాంతకమని, వాడకాన్ని తగ్గించాలని ప్రొఫెసర్ డాక్టర్ సురేశ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ వైద్య కళాశాలలో సోమవారం యాంటీ మైక్రోబయల్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల దవాఖాన వైద్యులు డాక్టర్ శ్వేత, డాక్టర్ అయేషా, డాక్టర్ దీప్తి, డైరెక్టర్ ఆలీబేగ్, డీన్ వెంకటరమణయ్య, చైర్మన్ గోపాల్ రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, కార్యదర్శి వసంతలత, మేనేజర్ దుర్గా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగింపు

**మేడ్చల్, నవంబరు 18:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ఖాజాగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 30లో ఉన్న 4.23 గుంటల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను రెవెన్యూ అధికారులు సోమవారం తొలగించారు. తహసీల్దారు శైలజ ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆక్రమణదారులు అధికారులను అడ్డుకోవడంతో పోలీసులు భద్రత తీసుకున్నారు. ఈ సందర్భంగా కబ్జాలో ఉన్న వారు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసు భద్రత మధ్య కొన్ని నిర్మాణాలను తొలగించారు. పూర్తిగా సర్వే చేసిన అనంతరం ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను ఉంటే తొలగిస్తామని తహసీల్దా తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**కాప్రా,నవంబర్ 18:** ఎన్‌పీసీఐఎల్ (న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్) కంపెనీలో ఇటీవల తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ కాప్రా సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈసీఐఎల్‌లోని ఎన్‌పీసీఐఎల్ సంస్థ ముందు ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి సత్యప్రసాద్,ఏఐటీయూసీ నేతలుఉన్నారు.

## తెలుగుభాష..మానవాళికి అమృతభాష

**జవహర్‌నగర్, నవంబర్ 18:** తెలుగుభాష మానవాళికి అమృతభాష అని, తెలుగులోనే మాట్లాడుదామని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వీ రమణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో గోదావరి కళామంజరి 'తెలుగుభాషకు పట్టాభిషేకం' అనే కార్యక్రమం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వీ రమణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.